# ప్రభుత్వరంగ సంస్థల ప్రవేటీకరణ చర్యలు నిరసిస్తూ జాతీయ యూనియన్ల ఐక్యవేదిక దేశవ్యాప్త నిరసన - 08-11-2011

ప్రభుత్వరంగ సంస్థలలోని నగదు నిల్వలను కాజేస్తూ, ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా, అన్ని ప్రభుత్వ సంస్థల నుండి పెట్టుబడులను ఉపసంహరిస్తూ, ప్రవేటీకరించే దిశలో మరియు అవుట్‌సోర్సింగ్ విధానాన్ని ప్రవేశపెట్టుంది. నవరత్న హోదా ఉన్న సంస్థలు అయిన కోల్ ఇండియా - సెయిల్ - గెయిల్ - ఓ.ఎన్.జి.సి. - ఆయిల్ ఇండియా - ఎన్.టి.పి.సి. లాంటి లాభాలు వచ్చే కంపెనీల నుండి పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా ప్రభుత్వం సొమ్ముచేసుకోవటానికి ప్రయత్నాలు ముమ్మారు చేస్తుంది. బి.యస్.ఎన్.ఎల్. నుండి లక్షమంది ఉద్యోగులను వి.ఆర్.యస్. ద్వారా తొలగించాలని, అవుట్ సోర్సింగ్ విధానాన్ని ప్రవేశపెట్టి, సంస్థను ప్రవేటీకరణ చేయాలనే ప్రయత్నాలు చేస్తుంది. మరొకవైపున ఆకాశాన్నంటే ధరలను, నియంత్రించే చర్యలు చేపట్టకుండా, పెట్టుబడి దారులకు కొమ్ముకాస్తుంది. దీనివలన, మధ్యతరగతి ఉద్యోగుల పరిస్థితి, ఇబ్బందికరంగా మారిపోతుంది. ఈవిధంగా ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసి, ప్రవేటీకరించాలనే, ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా, **08-11-2011** న, దేశవ్యాప్తంగా, అన్ని జాతీయ యూనియన్లు, ఐ.యన్.టి.యు.సి.- బి.ఎమ్.యస్. లతో సహా (ఎప్పుడూ ప్రభుత్వ అనుకూలంగా ఉండే యూనియన్లు), నిరసన కార్యక్రమాలు, జైల్‌భరో - ధర్నాలు - వగైరాలు చేపట్టున్నాయి.

దానికి మద్ధతుగాను మరియు బి.యస్.ఎన్.ఎల్ సంస్థలో వి.ఆర్.యస్. ప్రవేశపెట్టే నిర్ణయాలను నిరసిస్తూ, అవుట్ సోర్సింగ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ, ధరల పెరుగుదలను అరికట్టాలని డిమాండుచేస్తూ, అన్ని ముఖ్య కేంద్రాలలో దేశవ్యాప్తంగా, ఎన్.ఎఫ్.టి.ఇ. యూనియన్, భోజన విరామ సమయంలో **08-11-2011** న, నిరసన ప్రదర్శనలు చేయాలని, కోయంబత్తూరులో జరిగిన జాతీయ కార్యవర్గం తీర్మానించింది. జిల్లా కార్యదర్శులు, బ్రాంచి కార్యదర్శులు, కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా సర్కిల్ యూనియన్ కోరుతుంది.

కె. అంజయ్య
సర్కిల్ కార్యదర్శి